విజయవాడ వార్త

## సమాజ హితం కోసం దామోదరం సంజీవయ్య నిస్వార్థంగా కృషిచేశారు : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సమాజ హితం కోసం నిస్వార్థంగా కృషి చేసిన దామోదరం సంజీవయ్య జీవితం నేటి యువతకు ఆదర్శమని సిపి రాజశేఖరబాబు



తెలిపారు. శనివారం సిపి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి,తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఆయన పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయినా, అన్న సహకారంతో విద్యనభ్యసించి పట్టుదలతో ఉన్నత స్థానాలకు ఎదిగారని, న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసిన అనంతరం రాజకీయ రంగంలో ప్రవేశించి, కేవలం 38 ఏళ్ళ వయస్సులోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారని దేశంలో అతి పిన్న వయస్సులో ముఖ్యమంత్రి అయిన నేతలో ఆయన ఒకరన్నారు. సామాజిక సమానత్వం, న్యాయం,ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్దత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా దండయాత్రలో పోలీసు డాగ్స్ స్క్వాడ్స్

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** సిపి రాజశేఖరబాబు అధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ డాగ్ స్క్వాడ్స్ నిలిచాయి. శనివారం జరిగిన దండయాత్ర కార్యక్రమంలో కమీషరేట్ పరిధిలో గంజాయి,డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలను గుర్తించడానికి ప్రత్యేక శిక్షణనిచ్చిన స్నిపర్ డాగ్స్‌లు కూడ పాలుపంచుకున్నాయి. ఈ స్నిపర్ డాగ్స్ వాహన తనిఖీల సమయంలో కార్లు,బైకులు ,లగేజీలను పరీక్షిస్తూ డ్రగ్స్ రవాణాను గుర్తించే చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అక్రమంగా దాచిన డ్రగ్స్‌ను వాసన ద్వారా త్వరగా గుర్తించడం



ద్వారా నేరాలకు వెలికి తీసే విధంగా ఇవి పనిచేస్తాయని తెలిపారు. ఇవి దండయాత్ర జరుగుతున్న సమయంలో అనుమానాస్పద ప్రదేశాలు,షాపులు,గోదాములు,లాడ్జిలు,హాస్టళ్ళు,బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు వంటి ప్రాంతాల్లో తనిఖీలను నిర్వహిస్తున్న సమయంలో డ్రగ్స్ దిచిన ప్రదేశాలను ఖచ్చితంగా గుర్తిస్తాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమంలో ఈ డాగ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ యాత్రలో డ్రగ్స్ యువతకు,విద్యార్థులకు ఎక్కడ డ్రగ్స్ ఉన్నాయో వాటిని ఏ విధంగా డాగ్స్ గుర్తిస్తాయి అనే తనిఖీలను మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ప్రారంభమైన మహాశివరాత్రి కూడలి తిరునాళ్ల

**నందిగామ ఫిబ్రవరి 14 ప్రభాతవర్త:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని దాములూరు గ్రామం కూడలి దక్షిణ కాశీగా పిలువబడే త్రివేణి సంగమ ప్రముఖ క్షేత్రమైన శ్రీ పార్వతి సమేత సంగమేశ్వర స్వామి



దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు నేటి నుంచిఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాశివరాత్రి తిరునాళ్ల 4 రోజుల పాటు విశేషంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో నరసింహం మూర్తి చైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు శనివారం ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ స్వామివారిని పెళ్లి కుమారుని చేయుట పుణ్యాహవాచనం, మండపారాధన తదితర పూజా కార్యక్రమాలు మరుసటి రోజు ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాత్రి 11.00 శ్రీపార్వతిసమేత సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించ పడతాయన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవ కార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు అధికసంఖ్యలో హాజరువుతారని ఆలయ ఛైర్మన్ తెలిపారు. భక్తుల రాకపోకలు ఎటువంటి ఆటంకాలను కలగకుండా అన్ని సౌకర్యాలతో పాటు భక్తుల రాక దృశ్య ప్రత్యేక ఏర్పాట్లు క్యూలైన్లు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేయడం జరిగినది. నందిగామ నియోజకవర్గంలో గల కంచికచర్ల శివ సాయి క్షేత్రం వీరులపాడు మండలం నందు జుజ్జూరు గ్రామంలో వేంచేసి ఉన్న శివాలయల నందు ఆదివారం శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

## ఉగ్రమూకల దాడిలో అమరులైన వీరుజవాన్లకు ఘన నివాళి

**తిరువూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తెలుగుదేశం తిరువూరు టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 2019లో ఉగ్రమూకల దాడిలో అమరులైన వీరజవాన్లకు తిరువూరు టౌన్ పార్టీ ఆఫీసులో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు వీర జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ



కార్యక్రమంలో బిసి నాయకులు కందిమళ్ళ శేషగిరిరావు మోదుగు వెంకటేశ్వరరావు వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పర్వతం శ్రీనివాసరావు, రామలింగేశ్వరావు యాంప్రాతి కిరణ్ దుక్కిపాటి ఖాళీ ప్రసాద్ తుళ్లూరు అనిల్ కొమ్ము బాబురావు ఎస్‌సి జిల్లా అధికార ప్రతినిధి షేక్ హుస్సేన్ కందిమాళ్ళ సాయి సుమిత్, రాంబాబు, తాళ్లూరి శ్రీనివాసరావు, హాసన్, గోదా రామ్‌శేఖర్, రవి తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తు జీవితం చిత్తు

### డ్రగ్స్‌పై దండయాత్రలో ఎస్సై మహాలక్ష్ముడు

**ఎ కొండూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు తిరువూరు సర్కిల్ పరిధిలోని ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో మైలవరం ఎసిపి ప్రసాదరావు తిరువూరు సిఐ గిరిబాబు, ఎ కొండూరు ఎస్సై జి.మహాలక్ష్ముడు డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై గంధం మహాలక్ష్ముడు మాట్లాడుతూ గంజాయి మత్తులో జీవితాన్ని చిత్తు చేసుకుని కుటుంబాలను రోడ్డున పడేయవద్దని డ్రగ్స్‌పై



దండయాత్ర సే నో టు డ్రగ్స్ సేవ్ లైఫ్ డ్రగ్స్ వద్దు బ్రో డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు డ్రగ్స్ కాదు భవిషత్తు ముఖ్యం అనే ప్లేకార్డులు చేతబూని గ్రామంలో ప్రజలకు ముఖ్యంగా యువతను ఆలోచింపచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచన టిడిపి సీనియర్ లీడర్ మోర్ల తిరుపతిరావు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి జంగా కిసోర్ పాగాల ఆంజనేయులు గ్రామ టిడిపి అధ్యక్షుడు కెవి సుబ్బారావు, పంబా గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక చేయూత పథకాలకు రూ.1.66 కోట్లకు ఆమోదం

### జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ, ఫిబ్రవరి 14,(ప్రభాతవార్త ) :** రాష్ట్రం ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి కోసం ఇస్తున్న ప్రోత్సాహకాల నిమిత్తం ఇప్పటి వరకు జిల్లాలో 21 క్లెయిమ్‌లకు రూ.1.66 కోట్ల రూపాయలకు జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) ఆమోదం తెలిపినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కమిటీ (డీఐఈపీసీ) సమావేశం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన శనివారం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రంలో జరిగింది. జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు, గ్రామీణాభివృద్ధి




శాఖ అధికారులు పాల్గొన్న కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికతకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు సత్వర అనుమతులు జారీచేస్తూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తితో అడుగులు వేయాలని, పారిశ్రామిక అభివృద్ధిలో జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పారిశ్రామిక అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు తదితరాలతో పాటు వివిధ పారిశ్రామిక చేయూత పథకాల అమలుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందని, ఆ వేగాన్ని సమన్వయ శాఖల అధికారులు అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్ని కోణాల్లో పెట్టుబడిదారులకు అవసరమైన సహాయసహకారాలను అందిస్తోందని వివరించారు. స్వర్ణాంధ్ర సాకారానికి పారిశ్రామిక అభివృద్ధి కీలకమని, జిల్లాలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులతో ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధిపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అత్యుత్తమ వాతావరణం రాష్ట్రంలోనూ జిల్లాలో ఉందన్నారు. వివిధ అనుమతులకు సంబంధించి సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వస్తున్న దరఖాస్తులను నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమల్లో పురోగతిని కమిటీలో చర్చించి, దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించేందుకు, యూనిట్ల ప్రారంభానికి కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. మహిళలను ప్రోత్సహించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రభుత్వం చేయూతనిస్తోందని, ఆర్థిక సాధికారతకు భరోసా కల్పిస్తుందనే నమ్మకాన్ని కల్పించేందుకు రైజ్ కేంద్రంలో ఈసారి డీఐఈపీసీ సమావేశం నిర్వహించినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, వాసిరెడ్డి మురళీకృష్ణ (ఫ్యాప్సియా), కనకదుర్గ (అలెప్), ఎం.సుదర్శన్ (డీఐఏ), రాజకుమారి (డిక్కీ), ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.



## ఎంపిను కలిసి న్యాయం చేయాలని వినతి పత్రం అందజేసిన ఓఆర్ఆర్ భూములు రైతులు

**కంచికచర్ల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కంచికయర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కోగంటి బాబు ఆధ్వర్యంలో కంచికచర్ల, వీరులపాడు మండలాల లోని ఔటర్‌రింగులో భూములు కోల్పోతున్న రైతులు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ ని విజయవాడ కేశినేని భవన్లో కలిసి రైతు సమస్యలపై చర్చించడం జరిగింది. అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కాదని, ఔటర్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు రిజిస్ట్రేషన్ విలువతో సంబంధం లేకుండా ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నాలుగు రెట్లు న్యాయ సమ్మతమైన నష్టపరిహారం అందజేయాలని రైతులు ఈ సందర్భంగా ఎంపీ ని కోరడం జరిగింది. ఓఆర్ఆర్‌లో పోతున్న భూములపై ఉన్న రుణాలు మాఫీ చేయాలని కోరడం జరిగింది. రైతులతో ప్రత్యేకంగా సమావేశమై రైతుల సమస్యలను సావధానంగా విన్న ఎంపీ మాట్లాడుతూ ఈ నెల 23 తర్వాత రైతులు, శాసనసభ్యులు, రెవిన్యూ, జాతీయ రహదారుల అదికారులతో జాయింట్ సమావేశం ఏర్పాటుచేసి, సమస్యలు చర్చించి రైతులకు మేలు జరిగేలా తగు నిర్ణయం తీసుకుందామని అన్నారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు గంగిరెడ్డి రంగారావు, బుడ్డి సూర్యప్రకాష్, వీరప్రసాద్, రామకృష్ణ నన్నపనేని భాస్కరరావు, టి జ్వానారెడ్డి, నన్నపనేని వి ఎల్ నరసింహా రావు, అల్లడి కోటేశ్వరరావు, జొన్నలగడ్డ బాబు, సూర్యదేవర రమ, మల్లెల సుబ్బారావు, చెన్నుపాటి రాధాకృష్ణమూర్తి , మంగినేని ఏడుకొండలు, జులూరు విశ్వనాథం, మంగళపూడి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన శైవక్షేత్రాలు

**కంచికచర్ల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కంచికచర్ల మండల పరిధిలోని శైవక్షేత్రాలు రంగురంగుల విద్యుత్ లైటులతో, మామిడి తోరణాలు కట్టి వివిధ పూలతో అలంకరిస్తారు. ఈనెల 15వ తారీఖున ఆదివారం నాడు తెల్లవారుజామున నుంచి మండల పరిధిలోని కంచికచర్ల పాత శివాలయం శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో, బైపాస్ రోడ్డు పక్కన ఉన్న శ్రీ శివసాయి క్షేత్రంలో, పరిటాల శివాలయంలో, కొత్తపేట, గనిఆత్కూరు, చెవిటికల్లు, మున్నలురు, కునికినపాడు, మొగులూరు, ఎస్.అమరవం, వేములపల్లి, పెండ్యాల, కీసర గండేపల్లి పేరుకులపాడు, గొట్టుముక్కల గ్రామాలలో వేంచేసియున్న శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించడం జరుగుతుందనిద ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవక్షేత్రాలలో తెల్లవారుజామున నుంచి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, మధ్యాహ్నం సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఎక్కడికి అక్కడ పర్యవేక్షణలో



భక్తులకు మంచినీరు సరఫరాతో పాటు ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాయంకాలం ప్రదోషకాలంలో ప్రత్యేక పూజలు, రాత్రి 8 గంటల సమయంలో శివ పార్వతుల శాంతి కళ్యాణం జరుగుతుందని, అనంతరం రాత్రి లింగోద్భవ కాలంలో స్వామి వారికి అభిషేకరం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు కాకాని సుమన్ హనుమంతు శర్మ మాట్లాడుతూ ఓం నమశివాయ శివాయ గురవే నమః కంచికచర్ల శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం పాత శివాలయం ది.15.02.2026 అనగా ఆదివారము మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మన శివాలయంలో శ్రీ విశ్వేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రవారాభిషేకం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుంది మధ్యాహ్నం 11 గంటల నుండి అన్నదానం కార్యక్రమం కూడా జరుగుతుంది సాయంకాలం ప్రదోషకాలంలో శ్రీ విశ్వేశ్వర స్వామి వారికి పంచ హారతులు అలాగే నక్షత్ర హారతి జరుపబడతాయి అలాగే రాత్రి 8 గంటలకు శివ పార్వతుల శాంతి కళ్యాణం జరుగుతుంది. రాత్రి లింగోద్భవ కాలంలో శ్రీ విశ్వేశ్వర స్వామి వారికి అభిషేక కార్యక్రమం జరుగుతుంది కావున భక్తులందరూ కూడా తమ యొక్క గోత్రనామములు తో పూజా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా భక్తులు మనవి చేశారు.

## కెజిబివిలో పూర్తిస్థాయిలో శానిటేషన్ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**ఎ కొండూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఎ కొండూరు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహాన్ని శనివారం సందర్శించారు. ఈ కెజిబివిలో ఇటీవల వసతి గృహంలో నిద్రిస్తున్న బాలికలపై



ఎలుకలు దాడిచేసి 12మంది బాలికలను గాయపర్చిన విషయం పాఠకులకు విధితమే ఈ బాలికల విద్యాలయంలో పారిశుధ్యం లోపం ఉందని దాన్ని పూర్తి స్థాయిలో పారిశుధ్య నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు ఆదేశాలు జారి చేశారు. ఈ కెజిబివిలో ఎలుకలు దోమల నివారణ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆ క్రమంలో కలెక్టర్ ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావుకు విద్యాలయంలో 6నెలల పాటు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ఈ కెజిబివిలో బాలికల పర్యవేక్షణ పట్ల నిర్లక్ష్యం వహించాల్సిన ఇన్చఆర్జ్ ప్రిన్స్‌పాల్, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలో విద్యార్ధినులు ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించి కెజిబివికి తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్షీశ కోరారు. కలెక్టర్ వెంట రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, ఎ కొండూరు మాజీ ఎంపిపి వాసం మునియ్య, రాష్ట్ర గిరిజన సంఘం నాయకుడు బి.గోపిరాజు మండల పిహెచ్‌సి డాక్టర్ వేముల స్వాతి, అధికారులు అనధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సేవ చేయడం అభినందనీయం

**మైలవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మానసిక వికలాంగ విద్యార్థులకు సహాయ సహకారాలు అందించటం దైవ సేవతో సమానమని ఐఆర్ఎస్ రైల్వే డివిజనల్ ఎలక్ట్రికల్ అధికారి పి.రవితేజ పేర్కొన్నారు. రాజాపేట మైలవరంలో శనివారం ఆరాధ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగ విద్యార్థులకు యునైటెడ్ క్రిస్టియన్ చర్చ్ ఆఫ్ ఇండియా కేతనకొండ వారి ఆధ్వర్యంలో స్ప్రింగ్ ప్రత్యేక పిల్లల పాఠశాలలో దుస్తులు అందించి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ సమాజంలో నిర్లక్ష్యానికి గురైన వారిని అక్కున చేర్చుకొని వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తూ వైద్యం, భోజన సదుపాయం కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులకు అభినందించారు. దాతృత్వమే దైవసేవ అని కొనియాడారు. దాతలైన యునైటెడ్ క్రిస్టియన్ చర్చ్ ఆఫ్ ఇండియా అధినేత నలకుర్తి ఇమ్మానియేల్‌కు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ట్రస్ట్ చైర్మన్ ఎన్.వందనం దాస్, వి.రమేష్ బాబు, ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రత్యూష, విద్యార్థినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వం సన్నద్ధం


**వత్సవాయి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల గ్రామంలోమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పవిత్ర మునియేటి ఒడ్డునశ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌నుఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు, రాజకీయ కార్యదర్శి,తెలుగుదేశం పార్టీ



పొలిట్‌బ్యూరో సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్‌జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్‌తొండపు దశరథ జనార్దన్ ప్రారంభించారు. ఈ శివరాత్రి పర్వదిన సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు. భక్తులకు జల్లు స్నానాలు, ఉదయం నుండే ప్రత్యేక అభిషేకాలు, పూజాలు, పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇదేవిధంగా మండలంలో వత్సవాయి, మక్కపేట, ఇందుకుపల్లి, కొంగర మల్లయ్య గుట్ట, ఖమ్మంపాడు తదితర గ్రామాల్లో నెలకొని ఉన్న శైవ క్షేత్రాల్లో ఉదయం నుండే అభిషేక కార్యక్రమాలు, రాత్రి స్వామి వారి కళ్యాణం విశేషంగా నిర్వహించనున్నారు.

## పోలంపల్లి డ్యామ్ మరమ్మత్తులకు నిధులు మంజూరుకై సిఎంకు వినతి పత్రం అందజేత

**వత్సవాయి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రిని కలిసి పోలంపల్లి డ్యామ్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వత్సవాయి మండలం, పొల్లంపల్లి గ్రామ పరిధిలో ఉన్న మునియేరు పాత ఆనకట్ట పునరుద్ధరణ మరియు మరమ్మత్తు పనులకు సంబంధించి అంచనా వ్యయం రూ.21.50 కోట్లుగా ఉండగా,ఈ ఆనకట్ట ద్వారా సుమారు 25 గ్రామాలకు చెందిన దాదాపు 36,000 ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందుతోంది. ఇటీవల వరుస వరదల కారణంగా ఆనకట్ట దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రైతుల ప్రయోజనార్థం ఆనకట్ట పునరుద్ధరణ పనులను అత్యవసర ప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. శనివారం ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి వినతిపత్రం సమర్పించగా, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగింది. అందువల్ల, మునియేరు పాత ఆనకట్ట పునరుద్ధరణ పనులకు త్వరితగతిన నిధులు విడుదల చేసి, పనులు ప్రారంభించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తాతయ్య ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా రాజమండ్రి ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఈనాం భూముల సమస్యను కూడా ప్రస్తావించగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య పేర్కొన్నారు.



## ఐసీఐసీఐ ప్రుస్మార్ట్ కిడ్స్ 360తో పిల్లల భవిష్యత్ సురక్షితం

**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ నూతన ప్లాన్ ఐసిఐసిఐ ప్రుస్మార్ట్ కిడ్ 360 దీర్ఘకాలిక పొదుపు పథకం పిల్లల భవిష్యత్తు ఆర్థిక అవసరాల కోసం, హామీ ఇవ్వబడిన ప్రయోజనాలతో తగిన ప్రణాళిక చేసుకోవడానికి ఇది కస్టమర్లకు వీలు, పిల్లల భవిష్యత్తు మైలురాళ్ళు అంటే పాఠశాల లేదా ఉన్నత విద్య లేదా యుక్తవయస్సు ప్రారంభ లక్ష్యాలకు అనుగుణంగా మనీబ్యాక్ లేదా ముందుగా నిర్ణయించిన ప్రకారం చెల్లింపులను అందిస్తుందని మనీబ్యాక్ ప్రయోజనాలతో పాటు ఈ పథకం పాలసీ వ్యవధి ముగింపులో ఏకమొత్తం చెల్లింపు రూపంలో హామీ ఇవ్వబడిన మెచ్యూరిటీ ప్రయోజనాన్ని అందిస్తుందని ఐసిఐసిఐ ప్రతినిధులు తెలిపారు.

## నక్కా నాగేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం



కర్లపాలెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఉత్తర్వులు మేరకు ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చింతయపాలెం పంచాయతీ రాళ్లచెరువుకు చెందిన నక్కా నాగేష్ కుటుంబ సభ్యులకు తాసిల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ నాగేష్ కుటుంబ సభ్యులను ఆదుకోవటానికి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని ఏమి హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరుపున ఆ కుటుంబానికి రావాల్సిన అన్ని ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నామని అన్నారు. ఇంకా ఏమైనా రావాల్సి ఉన్న అన్ని వెంటనే అందజేస్తాం అన్నారు. ఈ సందర్భంగా వి ఆర్. ఓ. సుభాని వారికి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అందజేశారు.

# బాపట్ల జిల్లా వార్త



## క్రీస్తు బోధనలతో సమాజ శ్రేయస్సు : ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టి ప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలను ఆచరించాలని మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు కోరారు. శనివారం భట్టి ప్రోలు మండలంలోని ఓలేరు పంచాయతీ పరిధిలో గల వెంకటరాజానగర్ ఆర్‌సిఎం సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేసుకున్న పునీత ఫ్రాన్సిస్ జెవియర్ నూతన దేవాలయాన్ని నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి మార్గంలో పయనించినప్పుడే అభివృద్ధితో పాటు శాంతియుత వాతావరణం కొనసాగుతుందని చెప్పారు. గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకుంటానని ఆనందబాబు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓలేరు మాజీ సర్పంచ్ స్వామి పాదం, పరుచూరి భాస్కరరావు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి సంజీవయ్య

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

బాపట్ల, ఫిబ్రవరి 14: ప్రభాతవార్త: సామాజిక న్యాయం, సమానత్వం మరియు పేద ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు దామోదర సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ కొనియాడారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో సంజీవయ్య 105వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1921లో కర్నూలు జిల్లాలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన సంజీవయ్య, స్వయంకృషితో అత్యున్నత శిఖరాలను అధిరోహించారన్నారు."భారతదేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించిన ఆయన, పదవీకాలంలో విద్య, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ ఆదర్శప్రాయమున్నారుపిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు."ఆడ, మగ అనే వివక్ష చూపకుండా పిల్లలందరినీ ఓపికతో చదివించాలి. విద్య ద్వారానే ఆర్థికాభివృద్ధి, ఉన్నత జీవన ప్రమాణాలు సాధ్యమవుతాయి" అని ఆయన ఉద్ఘాటించారు. యానాదుల వివరాలు సేకరించండి:జిల్లాలోని 20 మండలాల్లో నివసిస్తున్న యానాది కుటుంబాల స్థితిగతులపై సమగ్ర సర్వే నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



**ఎన్ని కుటుంబాలు ఉన్నాయి? వారిలో ఎంతమందికి ఆధార్, రేషన్ కార్డులు ఉన్నాయి? ఇంటి స్థలాలు ఉన్నాయా లేదా?** అనే అంశాలపై పూర్తి నివేదిక సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే ఆధార్ కార్డు తప్పనిసరని, లేని వారికి వెంటనే ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఆర్వో, ఉప కలెక్టర్ లవన్న, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, డీఎస్డీఓ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావుతో పాటు వివిధ శాఖల అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు దేవరకొండ రాము, డాక్టర్ చారువాక. తదితరులు పాల్గొన్నారు.

# క్రీడారంగంలో విద్యార్థులు రాణించాలి

భట్టి ప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: భారత దేశ ప్రతిష్టను పెంచేందుకు విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలని జాతీయ అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ఇండియన్ వాలీబాల్ కోచ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి అరికపూడి రమణరావు పిలుపునిచ్చారు. శనివారం భట్టి ప్రోలులోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్వర్గీయ పులికొండ రాధాకృష్ణ గుప్తా, కొసన సుబ్బారావు(ఎన్‌డిఎస్) మెమోరియల్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. రమణరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడల పట్ల విద్యార్థులలో ఆసక్తి పెరుగుతోందన్నారు. దీనికి అనుగుణంగానే పూర్వ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఆర్గనైజింగ్ కమిటీ నిర్వాహకులను రమణరావు అభినందించారు. తొలుత కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన మహిళా క్రీడాకారులు ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో పాల్గొన్నారు. కమిటీ కార్యదర్శి వంగర శేషగిరిరావు మాట్లాడుతూ కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన పురుషుల జట్లు పోటీలలో పాల్గొంటున్నాయని చెప్పారు. రాత్రి



సమయంలోనూ ఫ్లడ్ లైట్ల వెలుతురులో వాలీబాల్ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీలు ఎం.రవీంద్రనాథ్ ఠాకూర్, సయ్యద్ మక్బుల్, బాపట్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ కరీముల్లా, లక్కరాజు లాలా, కరీంశెట్టి రెడ్డయ్య, అల్లాబక్షు, కరీంశెట్టి సుబ్బారావు, గార్యాల వెంకటేశ్వరరావు, గల్లా వెంకట శివనాగేశ్వరరావు, వివిధ పాఠశాలల వ్యాయామోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికు ఏర్పాట్లు పూర్తి

నిజాంపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: మండలంలోని వివిధ శైవ క్షేత్రాలలో జరగనున్న మహాశివరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశామని తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన నిజాంపట్నం శివారు గోకర్ణమఠం, నిజాంపట్నం, కొత్తపాలెంలలోని శైవ క్షేత్రాలలోని స్వామివార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. భక్తుల కోసం తాగునీటి



ఏర్పాట్లు, పరిసరాల పరిశుభ్రత కోసం పంచాయితీ సిబ్బంది పని చేస్తున్నారన్నారు. ఆయన వెంట ఎస్ఐ తిరుమలరావు, పంచాయితీ కార్యదర్శి మోదీ శ్రీనివాసరావు, దేవాదాయశాఖ ఇఓ , సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ ధర్మంలో మహిళల పాత్ర కీలకం

రేపల్లె, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:హిందూ ధర్మంలో మహిళల పాత్ర కీలకమైనదని జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకర రావు అన్నారు. శనివారం మండలంలోని పోటుమెరక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిపరాశక్తి, లక్ష్మీదేవి, సరస్వతీ దేవి, కనకదుర్గమ్మ



లను ఆరాధించిన విధంగానే గ్రామ దేవతలను ఆరాధిస్తున్నామంటే స్త్రీ శక్తి ప్రాధాన్యతను గుర్తు చేసుకోవాలన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని పూజించడం వలన సకల శుభాలు కలుగుతాయని హేమశంకర రావు చెప్పారు. అర్చకుడు కట్ట మహేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు, ఆర్. చెంచయ్య, బి. సుందర రామిరెడ్డి, జి. కామయ్య, బుల్లిబాబు, ఆర్. సుబ్బారావు, కె. వీరరాఘవయ్య, కె. వెంకట పున్నమ్మ, శ్రీకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శప్రాయులు దామోదరం సంజీవయ్య

## చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త: తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను శనివారం బాపట్ల జిల్లా పోలీస్



ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి, తన స్వయంకృషితో దేశ రాజకీయాల్లో ధ్రువతారగా వెలిగిన సంజీవయ్య జీవితం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. 1921లో కర్నూలు జిల్లా పెద్దపాడులో జన్మిం చారన్నారు కేవలం 38 ఏళ్ల పిన్న వయసులోనే ఉమ్మడి ఏపీకి రెండో ముఖ్యమంత్రిగా, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారన్నారు. ముఖ్యమంత్రిగా సంజీవయ్య ప్రవేశపెట్టిన భూసంస్కరణలు, సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ నేటికీ ఆదర్శనీయమన్నారు. కేంద్ర మంత్రిగా కార్మిక సంక్షేమానికి, ఏఐసీసీ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పదవులను బాధ్యతగా భావించిన నిస్వార్థ నాయకుడు అని అన్నారు. సంజీవయ్య ఆశయాలకు అనుగుణంగానే పోలీసు యంత్రాంగం పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు, సామాన్యులకు పోలీసు శాఖ అండగా నిలవాలని, వారికి భరోసా కల్పించేలా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సీఐ జి.నారాయణ, సోషల్ మీడియా సీఐ డి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ షేక్ మోలుద్దీన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ -1 అక్రమాల పై సిట్ నియామకం



రేపల్లె, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: ఎపిపిఎస్‌సి 27/2018 నోటిఫికేషన్ నియామకాలలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై దర్యాప్తు నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో సభ్యుడిగా సిఐడి ఎస్పీ కె.చక్రవర్తి నియమితులయ్యారు. దర్యాప్తు వ్యవహారంలో పూర్తి అధికారాలను సిట్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మార్చి 16వ తేదీ లోపు సమగ్రమైన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. 2018 గ్రూప్ 1 బ్యాచ్‌కు సంబంధించి హైకోర్టు ఉత్వర్వులలో 24 మంది ఆర్డీవోలు, ఒక కమిషనర్, సిఎంఆర్ పి.డి ఒకరు ఉన్నారు. సిట్ దర్యాప్తులో ఎవరెవరికి అవకతవకలతో సంబంధం ఉందో తేలనుంది. అప్పటి వరకు గ్రూప్ 1 అధికారులను ప్రాధాన్యత లేని పోస్టులలో నియమించాలని హైకోర్టు ఆదేశించింది.

## రూ.5లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం

నిజాంపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య అన్నారు. శనివారం మండలంలోని ఆముదాలపల్లి శివారు గాజులవారిపాలెంలో రూ.5లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్‌కు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమనా న్నరు. గ్రామాలలోని ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, కృష్ణ, కుమారస్వామి, ప్రభాకరరావు, పి కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## అరవపల్లి తిరునాళ్ళలో భక్తులకు ఆహారం

రేపల్లె, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: అరవపల్లిలో కొలువైన శ్రీ బాలకోటేశ్వర స్వామి తిరునాళ్ళ సందర్భంగా గత 27 సంవత్సరాలుగా ప్రముఖ వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావు అన్నసంతర్పణ కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు అన్నసంతర్పణ కార్యక్రమం ప్రారంభిస్తారు. అన్నప్రసాదం స్వీకరించి స్వామి వారి కృపకు భక్తులు పాత్రులు కావాలని మోపిదేవి శ్రీనివాసరావు శనివారం కోరారు.




**శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో..**

మహాశివ రాత్రి సందర్భంగా అరవపల్లి బాల కోటేశ్వరస్వామి దేవాలయాన్ని దర్శించుకునే భక్తుల కోసం అహార పదార్థాలను పంపిణీ చేస్తామని రేపల్లె శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం గౌరవాధ్యక్షురాలు పొన్నూరు గౌరీ రామకుమారి శనివారం తెలిపారు క్యూలైన్‌లోఉండే భక్తులకు పులిహోర, సెనగలు, కేసరి, స్వీట్, బూందీ, మజ్జిగ, మంచినీరు, పుచ్చకాయ ముక్కలు ఆందజేస్తామని ఆమె చెప్పారు.

# బడ్జెట్లో అన్ని వర్గాలకు పెద్దపీట

## పత్తిపాడు ఎమ్మెల్యే

వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా మాజీ కలెక్టర్, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు రాష్ట్ర బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026 2027 బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూపొందించ బడిందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను విస్మరించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతి వర్గాన్ని సమాన దృష్టితో చూస్తోందని వివరించారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రాంతీయ సమతుల్యతతో అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ఈ బడ్జెట్



రూపొందించబడిందని తెలిపారు. రాష్ట్ర విభజనతో వచ్చిన ఆర్థిక ఇబ్బందులు, గత పాలనలో జరిగిన ఆర్థిక నష్టాలు క్లిష్టంగా మారాయని చెప్పారు. ఆ సమస్యలను పరిష్కరించడానికి రెండు సంవత్సరాల కాలం సరిపోదని తెలియజేశారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత బడ్జెట్ తప్పిదాలను సరిదిద్దే దిశగా ప్రస్తుత బడ్జెట్ భవిష్యత్ అభివృద్ధికి బాటలు వేస్తోందని వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రాష్ట్రాన్ని హ్యాపీ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఈ బడ్జెట్ ఆ దిశగా ఒక కీలకమైన అడుగని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సహకారం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. మొత్తానికి ఈ బడ్జెట్ స్వర్ణాంధ్రప్రదేశ్‌కు నాంది పలికేలా, రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేసేలా రూపొందించ బడిందని ఎమ్మెల్యే డాక్టర్ రామాంజనేయులు స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ లీగ్ పోటీలలో కృష్ణా,ప్రకాశం జిల్లాల జట్లకు ప్రథమ స్థానం

భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి వాలీబాల్ లీగ్ పోటీలలో 8 టీమ్‌లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. శనివారం భట్టిప్రోలు తమ్మన



మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో పులికొండ రాధాకృష్ణ గుప్తా, కొసన సుబ్బారావు మెమోరియల్ ఆధ్వర్యంలో జరుగుతున్న వాలీబాల్ లీగ్ పోటీలలో గుంటూరు-కృష్ణా జిల్లాల మహిళా టీమ్‌లు పోటీపడగా కృష్ణా జిల్లా మహిళల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. పురుషుల విభాగంలో బాపట్ల, కృష్ణా జిల్లాల జట్లు పోటీపడగా కృష్ణా జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రకాశం, ఎన్టీఆర్ జిల్లాల జట్లు మధ్య జరిగిన పోటీలో ప్రకాశం జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రకాశం, గుంటూరు జిల్లాల జట్లు పోటీపడగా ప్రకాశం జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు, అల్లాబక్షు , కె. సుబ్బారావు, వి. శేషగిరిరావు, షేక్ కరీముల్లా, జి. వెంకటేశ్వరరావు, జి. వి. శివనాగేశ్వర రావు, సి హెచ్. శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: రానున్న ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలని ఛానల్‌కు గేట్ వాల్ ఏర్పాటు చేయాలని సభ్యులు సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎఇ సువర్చల, భట్టి ప్రోలు సాగునీటి



భట్టి ప్రోలు సాగునీటి సంఘం సభ్యులు తీర్మా నించారు. శనివారం మండలంలోని వెల్లటూరు నీటి పారుదల శాఖ కార్యాలయంలో సమావేశం జరిగింది. అద్దేపల్లి ట్యాంక్ సప్లై ఛానల్‌కు సక్రమంగా సాగునీరు అందడంలేదని సభ్యులు తెలిపారు. ఎటిఎస్ ఛానల్ హెడ్ స్లూయిజ్‌కు దిగువన, వెల్లటూరు సంఘం అధ్యక్షుడు వై. కరుణ శ్రీనివాసరావు, డొక్కు శ్రీనివాస రావు, కుంచె వెంకటేశ్వర రావు, పోలన వెంకట రమణ, కాట్రగడ్డ నాగమల్లే శ్వరరావు, ఆదినబసవపున్నయ్య, నాంచారయ్య, వెల్లటూరు లాకుఐసి అసిస్టెంట్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు డ్రగ్స్,ఆల్కహాల్ కు దూరంగా ఉండాలి

నగరం, ఫిబ్రవరి14, ప్రభాతవార్త: ప్రజలు డ్రగ్స్, ఆల్కహాల్ కు దూరంగా ఉండాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ మార్టురి శ్రీరామ్ ప్రసాద్ అన్నారు. శనివారం నగరం మండలంలోని పెదపల్లి



పంచాయితీలో డ్రగ్స్, ఆల్కహాల్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం వలన కలిగే దష్పరిణామాల గురించి వివరించి , డగ్, మత్తుపదార్థాల వలన ఎన్నో జీవితాలు నాశనం అవుతున్నాయని ప్రతి ఒక్కరూ వీటికి దూరంగా వుండి వారి జీవితాలలో వెలుగులు నింపుకోవాలన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎ. విజయలక్ష్మి మాట్లాడుతూ డ్రగ్స్ అమ్మకం , రవాణా, కొనుగోలు ఎవరికి తెలిసిన కంట్రోల్ నెం 14405, 9490455599 నెంబర్ల కు సమాచారం తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అట్ల నాగార్జున, కేసన వెంకట నాగేశ్వరావు, యడవల్లి శ్రీనివాసరావు, అట్ల మాణిక్యరావు , గ్రామసు _లు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా సిమ్స్ మై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

గుంటూరు విద్య ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : సిమ్స్ మై స్కూల్ 13వ వార్షికోత్సవ వేడుకలు సిమ్స్ కళాశాల ఆవరణంలో అంగరంగ వైభవంగా జరిగాయి .సిమ్స్ విద్యాసంస్థల అధినేత భీమనాదం భరత రెడ్డి నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు ఊశ శ్రీ వకుల్ జిందాల్ గారు(ఐపిఎస్), శ్రీ భరణి శంకర్ (బిగ్ బాస్ ఫేమ్, సినిమా యాక్టర్) మరియు గుంటూరు డీఎస్పీ శ్రీ అబ్దుల్ అజీజ్ గారు, హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు డీఎస్పీ అబ్దుల్ అజీజ్ గారు, భరణి శంకర్ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మీ చిన్నారులను క్రమ శిక్షణ, విద్య రంగంలో



ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాలకు ఎంత బాధ్యత ఉందో అలాగే విద్యార్థి తల్లితండ్రులకు కూడా బాధ్యత ఉంది అని మాట్లాడారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సిమ్స్ మై స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి ఎనలేని దని కొనియాడారు. భారత దేశ భవిష్యత్తు రానున్న రోజులలో విద్యావంతుల భుజస్కంధాలపై ఉందని భావి భారత పౌరులను తీర్చిదిద్దటంలో సిమ్స్ మై స్కూల్ ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు .సిమ్స్ విద్యాసంస్థల సెక్రెటరీ కరస్పాండెంట్ డాక్టర్ శివ శిరీష గారు మరియు డైరెక్టర్ బి. భరత్ రెడ్డి గార్లు మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో ఉన్నతమైన విద్యతో పాటు ఇంకా మరెన్నో కోర్సెస్ అందించడానికి ఆలోచన చేస్తున్నామన్నారు.

## విద్యుత్తు కాంతుల వెలుగులో శివరాత్రి వేడుకలకు ముస్తాబైన శైవ క్షేత్రాలు

పెదనందిపాడు, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త) శివరాత్రి వేడుకలు సందర్భంగా విద్యుత్ దీపాల వెలుగులలో చరిత్ర ప్రాశస్త్యం. కలిగిన శైవ క్షేత్రాలు ముస్తాబైనవి. పెదనందిపాడు శ్రీ బాలా త్రిపుర సుందరి శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం లో ఆదివారం శివరాత్రి సందర్భంగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వహణ అభివృద్ధి కమిటీ సెక్రటరీ తడవర్తి సురేష్ బాబు తెలిపారు. పెదనందిపాడు మీదుగా కోటప్పకొండ. గోవాడ. క్వారీ తిరునాళ్లకు వెళ్లే భక్తులకు ఆలయం ప్రాంగణంలోఉచిత భోజన ఏర్పాటు చేసినట్లు పాలకమండలి అధ్యక్షులు ముద్దన నాగరాజుకుమారి. దాసరి సత్యనారాయణ గౌరవ అధ్యక్షులు దాసరి శేషగిరిరావు. రావి శివరామకృష్ణయ్య. ముద్దన రాఘవయ్యలు తెలిపారు.



## రేపల్లె-సికింద్రాబాద్-రేపల్లె ఎక్స్‌ప్రెస్‌లలో రిజర్వేషన్ కుదింపు

రేపల్లె, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: పగటి సమయంలో రేపల్లె-సికింద్రాబాద్-రేపల్లె రైల్వే స్టేషన్ల మధ్య రాకపోకలు సాగించే ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు రిజర్వేషన్ సదుపాయాలను దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు కుదించారు. 17646 నెంబరుతో నడిచే రేపల్లె-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలులో 5 స్లీపర్ క్లాస్ బోగీలలోనే రిజర్వేషన్ సౌకర్యం అమలులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ 6,7,8,9 బోగీలలో రిజర్వేషన్‌ను రద్దు చేశారు. ఈ బోగీలలో ప్రయాణీకులు రిజర్వేషన్ లేకుండానే ప్రయాణించవచ్చు. అదే విధంగా సికింద్రాబాద్ నుండి రేపల్లెకు బయల్దేరే 17645 ఎక్స్‌ప్రెస్‌కు రిజర్వేషన్ సదుపాయాలను కుదించారు. ప్రస్తుతం ఏ రోజు చూసుకున్నా రిజర్వేషన్ పూర్తిగా భర్తీ కావడంలేదు. దీంతో అధికారులే రిజర్వేషన్ బోగీలను 5కు కుందించారు. ఎలాగూ ఎసి రిజర్వేషన్‌తో నడిచే ఎక్స్‌ప్రెస్ రైలులో 4 బోగీలు అందుబాటులో ఉంటాయి. 11 బోగీలలో రిజర్వేషన్‌తో సంబంధంలేకుండా ప్రయాణించే అవకాశాన్ని దక్షణ మధ్య రైలే వ్శాఖ అధికారులు కల్పించారు.

